# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


సంచిక : 91 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 29-6-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.

## శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

- రోదసీ యాత్ర నవశకానికి నాంది అని వెల్లడి

న్యూఢిల్లీ ,
శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవసహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై'

-మిగతా 2 లో

## 2029లో నియోజకవర్గాల
# పునర్విభజన

### కంచగచ్చిబౌలి భూములను అభివృద్ది చేస్తాం

- జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే
- పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- పిజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు.

-మిగతా 2 లో








## ఇరిగేషన్ శాఖను భ్రష్టు
# పట్టించిన కేసీఆర్

- ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
- జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్

గద్వాల, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు

-మిగతా 2 లో

## అధ్యక్షుల ఎన్నిక కు
# మోగినా నగారా

### తెలుగు రాష్ట్రాలో బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

- నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్
- 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ
- జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం



హైదరాబాద్, . జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా

-మిగతా 2 లో




## ఆర్టికల్ 370 అంబేద్కర్
# రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం

- దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఒకే రాజ్యంగం అవసరం
- ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుంది
- రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుంది
- జస్టిస్ బీఆర్ గవాయ్

న్యూఢిల్లీ ,జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
ఆర్టికల్ 370పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో రాజ్యాంగ ప్రవేశిక పార్క్ ప్రారంభోత్సవంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఒకే రాజ్యంగం అవసరమన్నారు. దేశంలో ఒకే రాజ్యాంగం అమలయ్యేలా ఆర్టికల్ 370ని తొలగించాలని పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని

-మిగతా 2 లో



## పాకిస్థాన్‌లో
# ఆత్మాహుతి దాడి..

### 13 మంది సైనికులు మృతి

న్యూఢిల్లీ ,
పొరుగు దేశం పాకిస్థాన్ లో సైనిక కాన్వాయ్ లక్ష్యంగా ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 13 మంది సైనికులు మరణించినట్లు ప్రముఖ వార్తా సంస్థ ఏఎఫ్‌పీ వెల్లడించింది. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఆత్మాహుతి బాంబు దాడి జరిగినట్లు పేర్కొంది.'ఒక ఆత్మాహుతి బాంబు పేలుడు పదార్థాలు నిండిన వాహనం సైనిక కాన్వాయ్‌పైకి దసుకెళ్లింది. ఈ పేలుడులో 13 మంది పాక్ సైనికులు మరణించారు. 10 మంది సిబ్బంది, 19 మంది పౌరులు గాయపడ్డారు'

-మిగతా 2 లో



## జాబ్ క్యాలెండర్ ఎందుకు
# చేయడం లేదు

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీల ను వెంటనే నెరవేర్చాలి
- 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బీఆర్ఎస్ మద్దతు
- పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు

హైదరాబాద్ జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల

-మిగతా 2 లో



# తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

- ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు
- హెచ్చరించిన ఐఎండీ.

హైదరాబాద్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )
తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి,

-మిగతా 2 లో

## పూరి రథయాత్రలో తొక్కిసలాట

### వందలాది మందికి తీవ్ర గాయాలు
### వివిధ ఆస్పత్రుల్లో వారికిచికిత్స

భువనేశ్వర్,
ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స



-మిగతా 2 లో

## దేశాన్ని భారీ సంక్షోభం నుంచి
# గట్టెక్కించిన మహా మేధావి పీవీ

### పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణం



హైదరాబాద్ .
సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి

-మిగతా 2 లో

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
ఆదివారం 29 జూన్ 2025

## శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

(మొదటి తరువాయి)

నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ -విస్నీవ్స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

## అధ్యక్షుల ఎన్నిక కు మోగినా నగారా

(మొదటి తరువాయి)

సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ పక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేఏషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల పక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు.

## ఆర్టికల్ 370 అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధం

(మొదటి తరువాయి)

తాము ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు.దేశంలోని ఒక రాష్ట్రంలో ప్రత్యేక రాజ్యాంగం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సిద్ధాంతానికి అనుగుణంగా లేదని.. దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒకే రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఊహించారని జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగమనే ఆలోచనను ఆయన ఎప్పుడూ ఇష్టపడలేదని పేర్కొన్నారు. ఆర్టికల్ 370ని సవాల్ చేసిన సమయంలో.. కేసు విచారణకు వచ్చినప్పుడు అది తమ ముందుకు వచ్చిందని.. విచారణ సమయంలో ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుందని తెలిపారు. మనం దేశాన్ని ఐక్యంగా ఉంచాలనుకుంటే మనకు ఒకే రాజ్యాంగం అవసరమని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన మాటలను తాను గుర్తు చేసుకున్నానన్నారు. రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుందని, యుద్ధ సమయాల్లో దేశం ఐక్యంగా ఉండకపోవచ్చని డాక్టర్ అంబేద్కర్‌ను విమర్శించారని గుర్తు చేశారు. రాజ్యాంగం అన్ని సవాళ్లకు అనుగుణంగా ఉంటుందని, దేశాన్ని ఐక్యంగా ఉంచుతుందని ఆయన ప్రతిస్పందించారని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ 'మన 75 సంవత్సరాల ప్రయాణంలో చుట్టూ ఉన్న పొరుగుదేశాల్లో పరిస్థితి ఎలా ఉందో మనం చూస్తున్నాం. భారతదేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొన్నప్పుడల్లా దేశం ఐక్యంగానే ఉంది. ఇది రాజ్యాంగం వల్లనే సాధ్యమైంది' అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్రసింగ్ ఫడ్నవీస్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడి..

(మొదటి తరువాయి)

అని పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఉత్తర వజీరిస్థాన్ జిల్లా ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఈ దాడికి ఇప్పటి వరకూ ఏ గ్రూపూ బాధ్యత వహించలేదు. అయితే, ఇటీవలే ఈ ప్రాంతంలో తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ సైనికులను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతోంది.

## తెలంగాణలో నాలుగు రోజులు వానలు..

(మొదటి తరువాయి)

ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడుతాయని పేర్కొంది.సోమవారం రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లితో పాటు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి.

# 2029లో నియోజకవర్గాల పునర్విభజన

(మొదటి తరువాయి)

పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు ఢిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. ఢిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

(మొదటి తరువాయి)

సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నెటటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నెటటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్దాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్దాంతం చేస్తున్నారన్న్ ÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు చేయడం లేదు

(మొదటి తరువాయి)

ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనురి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

### దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహా మేధావి పీవీ

(మొదటి తరువాయి)

దేశాన్ని భారీ సంక్షోభం నుండి గట్టెక్కించిన మహా మేధావి పీవీ నరసింహారావు అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని గుర్తు చేశారు.గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించింది. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టింది. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపింది. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించింది.

### పూరి రథయాత్రలో తొక్కిసలాట

(మొదటి తరువాయి)

పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## 2025 జూన్ 29, ఆదివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
చతుర్థి: జూన్ 28, ఉదయం 9:54 నుండి జూన్ 29, ఉదయం 9:14 వరకు
పంచమి: జూన్ 29, ఉదయం 9:14 నుండి జూన్ 30, ఉదయం 8:19 వరకు
నక్షత్రం
ఆశ్లేష: జూన్ 28, ఉదయం 6:35 నుండి జూన్ 29, ఉదయం 6:34 వరకు
మఘ: జూన్ 29, ఉదయం 6:34 నుండి జూన్ 30, ఉదయం 6:26 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
ఉదయం 5:48 -సాయంత్రం 6:50
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 9:33
చంద్రాస్తమయం: రాత్రి 10:10
శుభ సమయాలు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:54 - 12:46
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:09 - 4:57
అశుభ సమయాలు
రాహుకాలం: సాయంత్రం 5:13 - 6:50
యమగండం: మధ్యాహ్నం 12:18 - 1:55
గులిక కాలం: మధ్యాహ్నం 3:31 - 5:08
దుర్ముహూర్తం: సాయంత్రం 5:02 - 5:54
వర్జ్యం: రాత్రి 9:14 - 10:58

# ప్రమాదమని తెలిసినా.. తప్పని ఫుట్ బోర్డు ప్రయాణం





**యాచారం,జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
చదువుల కోసం విద్యార్థులు నానా తిప్పలు పడుతున్నారు. బస్సులు ఎక్కువగా లేకపోవడంతో ప్రమాదం అని తెలిసిన విద్యార్థులకు ఫుట్ బోర్డు ప్రయాణం తప్పడం లేదు. విద్యార్థుల గోసలు చూస్తుంటే తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కడ్తల్ మండలం పల్లె చల్కతండ నుంచి సుమారుగా 70 మంది , యాచారం మండలం నక్కర్త- మేడిపల్లి మల్కీజ్ గూడ గ్రామంల నుండి ఇబ్రహింపట్నం, హైదరాబాద్ ప్రాంతాలకు దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు గున్ గల్ మోడల్ స్కూల్,మరియు ఇంటర్, డిగ్రీ ,ఇంజనీరింగ్ తదితర ఉన్నత చదువులు చదవడానికి వెళ్తుంటారు. కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహింపట్నం మహేశ్వరం బస్సు డిపో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక బస్సు సౌకర్యం లేకపోవడంతో బస్సులు లేదా ఎవరైనా లిఫ్ట్ ఇస్తారో అని రహదారిపై వేయికళ్లతో ఎదురుచూస్తూ ఉంటున్నారు. బస్సులో పూర్తిస్థాయిలో ప్రయాణికులు ఉండడం వల్ల సీట్లు లేక నిలబడి, ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తూ విద్యార్థులు అలసిపోతున్నారు. ముఖ్యంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇంటికి వచ్చే సమయంలో కూడా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతూ గ్రామానికి చేరుకుంటున్నారు. గతంలో ఉదయం సాయంత్రం సమయంలో ఇబ్రహీంపట్నం డిపో కు చెందిన బస్సులు ఉమెన్స్ కాలేజీ , నలగొండ్ ఎక్స్ రోడ్డు , కల్వకుర్తి డిపోకు చెందిన బస్సులు ఆమనగల్ మాల్ నుంచి బస్సులు ఉండేవి, ప్రస్తుతం ఆ బస్సు లేకపోవడం వల్ల ఆమనగల్ తాటిపర్తి నుంచి వచ్చే బస్సుల్లో మేడిపల్లి నక్కర్త, పలే చేల్కతండ మల్కి జ్ గూడ విద్యార్థులు కాలేజీలకు వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు , నాయకులు స్పందించి గతంలో మాదిరిగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

## పీవీ జయంతిపై ఘన నివాళులు



**హైదరాబాద్, జూన్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ గాంధీభవన్‌లో శనివారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ విగ్రహానికి పుష్పాంజలులు అర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను నేతలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పీసీసీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు భారీ ఏర్పాట్లు

**మాడుగుల, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండలంలోని అందుగుల గ్రామంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్,విశారదన్ మహరాజ్, ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ తదితర ప్రముఖులు హాజరవుతారు అని విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు.

## యువ రైతు ఆత్మహత్య



**మాడుగుల, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండలంలోని నర్సాయిపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కడారి అంజన్ కుమార్ (వయసు 36), వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. జూన్ 27న సాయంత్రం కొలుకులపల్లి వెళు న్నానని చెబుతూ ఇంటినుంచి బయల్దేరి తిరిగి రాలేదు. జూన్ 28 ఉదయం గ్రామ శివారులోని ఓ గుట్టపై ఉన్న రేలా చెట్టుకు అంజన్ ఉరివేసుకుని మృతిచెందినట్టు బంధువులు గుర్తించారు. తల్లి అంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని మాడుగుల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల మంజూరుపై హర్షం



**మిర్యాలగూడ, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ తెలిపారు. ఇది ఉమ్మడి జిల్లా చరిత్రలో మొదటిసారి జరగడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్‌లను అభినందించారు.

## మేడి పూర్ పాఠశాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**– టెక్నాలజీ, వసతులపై దృష్టి**



**నాగర్‌కర్నూల్, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని మేడి పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు విశ్వాసం పెంచే దిశగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధనలను కలెక్టర్ పరిశీలించారు. ఈ తరగతులను సమర్థవంతంగా కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి చర్చలో, వారికి ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాములు, నోట్ బుకులు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన గదిని పరిశీలించిన కలెక్టర్, పాఠశాల లోని మరుగుదొడ్ల అవసరాలపై స్పందించారు. బాలికలకు 3, బాలురకు 4 యూనిట్ల మరుగుదొడ్లను మంజూరు చేయాలని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ ఉపాధ్యాయుని స్థానాన్ని వర్క్ అడ్జస్ట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని డీఈవోను ఆదేశించారు. గత సంవత్సరం పదో తరగతిలో 51 మంది విద్యార్థులలో 47 మంది ఉత్తీర్ణత సాధించిన విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు గౌడ్ కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన నలుగురు విద్యార్థులు సప్లిమెంటరీ ద్వారా ఉత్తీర్ణత సాధించారని, అందరూ ఇంటర్మీడియట్ విద్యకు చేరారని తెలిపారు.

## రేవంత్ ప్రభుత్వానికి పేర్లు మార్చడం, విగ్రహాలు మార్చడమే సరిపోయింది

**–అన్నపూర్ణ కేంద్రాల పేరు మార్పు మంచి పద్దతి కాదు**
**–అన్నపూర్ణ అంటే ఆకలి తీర్చే అమ్మ... ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



**షాద్ నగర్, జూన్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేర్లు మార్చడం, విగ్రహాలు మార్చడంతోనే సరిపోయిందని.... ప్రజల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా ఇలా పేర్లు మార్చడం సరైనది కాదని ఎమ్మెల్సీ నాగూర్ కుంట నవీన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతి తెలుగు వారు అనపూర్ణ అనే పేరును ఒక పేరులా కాకుండా ఆకలి తీర్చే అమ్మలాగా భావిస్తారని అలాంటి సెంటిమెంట్ ఉన్న అన్నపూర్ణ కేంద్రాల పేరును మార్చి ఇందిరమ్మ క్యాంటీన్లుగా పేరు పెడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్ణయం సరైంది కాదని గత కొంతకాలం నుండి హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ భోజన కేంద్రాల ద్వారా ఎంతో మందికి 5 రూపాయలకే భోజనం అందించిందని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పరిరక్షణకు తల్లిదండ్రులకు విజ్ఞప్తి



**ఆమనగల్, జూన్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మండలంలోని చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంఈఓ పాండు, సీఆర్పీ కిషన్, హెచ్‌ఎం రామచంద్ర, విజయ టీచర్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నిలదొక్కుకోవాలంటే ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపకుండా సమకూర్చాలన్న విజ్ఞప్తి తల్లిదండ్రులకు చేశారు.

**వంట మనిషికి ఆర్థిక సాయం**
మధ్యాహ్న భోజనంలో వంటమనిషిగా పనిచేస్తున్న గౌని చంద్రకళకి నెలకు రూ.1000 చొప్పున ఏడాది పాటు ఆర్థికసాయం అందించనున్నట్లు తెలగమల్ల రవికుమార్ ప్రకటించారు. ప్రారంభంగా రూ.5000 ను ఎంఈఓ చేతుల మీదుగా అందజేశారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

## మెరుగైన వైద్యసేవల దిశగా ఆరోగ్యశ్రీ సీఈఓ పి. ఉదయ్ కుమార్ సమీక్ష



**నాగర్‌కర్నూల్, జూన్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల స్థాపనకు మూడేళ్లు పూర్తి చేసిన సందర్భంగా శనివారం రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈఓ పి. ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానా విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. వైద్య కళాశాల పరిధిలో ఫిజియాలజీ, అనాటమీ, హెమటాలజీ ల్యాబ్‌లు, లైబ్రరీ, లెక్చర్ హాల్స్‌ను సందర్శించారు. మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రిలో ఐసీయూ, ఆర్‌ఐసీయూ, ల్యాబ్, బ్లడ్ బ్యాంక్ తదితర విభాగాల్లో అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు ఛాంబర్లో విభాగాధిపతులతో ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. అందిస్తున్న సేవలు, సిబ్బంది ఖాళీలు, అవసరమైన పరికరాలపై వివరాలు తెలుసుకుని వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ నివేదిక ఆధారంగా మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని వెల్లడించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదని, ప్రభుత్వ ఆసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందేలా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్‌ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండేలా చూడాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి బృందం, వైద్యులు, టీచింగ్ ఫ్యాకల్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీల వసతులపై న్యాయ సేవాధికారుల తనిఖీ



**నాగర్‌కర్నూల్, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి నసీమా సుల్తానా జూన్ 28న పట్టణంలోని సబ్ జైలును సందర్శించారు. ఖైదీలకు కల్పిస్తున్న వసతులపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్నాయా అని వ్యక్తిగతంగా వారిని ప్రశ్నించారు. ఆర్థికంగా వెనుకబడ్డ ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలిపింది. వంట గది, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడమే కాక రుచి చూసారు. ఈ సందర్శనలో జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దుష్ప్రచారానికి బదులిస్తాం



**తిమ్మాజిపేట, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తిమ్మాజిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ యువ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సారథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు, దుష్ప్రచారం ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, పోలీస్ బెదిరింపులకు భయపడవద్దని, లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ యువత చురుగ్గా పాల్గొనాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీల దాగదనం, గ్రామస్థాయిలో అధికారుల ప్రవర్తనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. సభలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నేతలు గోపి గౌడ్, జైపాల్ రెడ్డి, పకీర్ స్వామి, రఘు, పండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేం హిందీకి వ్యతిరేకం కాదు: శరద్ పవార్

**న్యూఢిల్లీ-జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహారాష్ట్ర ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకం కాదని, కానీ 1 నుంచి 4 తరగతుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాలని నిబంధన విధించడం మాత్రం తగదని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు. 5వ తరగతి నుంచి హిందీ నేర్చుకోవడం విద్యార్థులకే మంచిదన్నారు. భాషా వివాదాలపై శుక్రవారం పవార్ స్పందిస్తూ.. దేశంలో 55 శాతం మంది మాట్లాడే హిందీని అలక్ష్యం చేయలేము. మరాఠా, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో 1 నుంచి 5వ తరగతి వరకు హిందీని మూడోభాషగా బోధించాలని గత వారం మహారాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులతో వివాదం మొదలైంది అని అన్నారు. మహారాష్ట్ర విద్యార్థులపై హిందీని రుద్దే ప్రయత్నాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తామని, జూలై 5, 7 తేదీల్లో విడివిడిగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని శివసేన (ఉద్ధవ్), మహారాష్ట్ర నవ నిర్మాణసేన పార్టీలు గురువారం ప్రకటించాయి.

## అమ్రాబాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం




**అమ్రాబాద్, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎంకే గార్డెన్ ఫంక్షన్ హాల్లో శనివారం ముఖ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రైతు భరోసా, ఉచిత ప్రయాణం వంటి పథకాల అమలును వివరించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజల్లో చైతన్యం కల్గించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కే. హరి నారాయణ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుందా మల్లికార్జున్, లీగల్ సెల్ చైర్మన్ శత్రు నాయక్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



**అమ్రాబాద్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం ఆకస్మికంగా సందర్శించిన అచ్చంపేట ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కళాశాల పరిసరాలను పరిశీలించడంతోపాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు రేపటి పౌరులని, వారికి విజ్ఞానం, నైపుణ్యాలతో నూతన భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. నల్లమల్ల ప్రాంతానికి చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ చూపాలని ప్రోత్సహించారు. యువతకు ఉత్తమ విద్యనే శక్తిగా మలచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుందా మల్లికార్జున్, లీగల్ సెల్ చైర్మన్ శత్రు నాయక్, అచ్చంపేట ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, జూనియర్ లెక్చరర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని మన్నూరు గ్రామంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీశైల దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో మన్నూరులోని గెస్ట్ హౌస్ వద్ద మహేష్ కుమార్ గౌడ్‌కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఇద్దరూ పార్టీ విషయాలు, నియోజకవర్గానికి సంబంధిత అంశాలపై సౌహార్దపూర్వకంగా చర్చించారు. కార్యక్రమంలో అమ్రాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కే. హరినారాయణ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పోచం గణేష్, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు రాజగోపాల్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నా కుమారుడి వీర్యాన్ని నాశనం చేయొద్దు..


### -బాంబే హైకోర్టులో మహిళ పిటిషన్



**బాంబే-జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
చనిపోయిన తన కుమారుడి వీర్యాన్ని నాశనం చేయవద్దని, తమకు అప్పగించాలని మహారాష్ట్ర రాజధాని ముంబై కి చెందిన ఓ తల్లి బాంబే హైకోర్టు ను ఆశ్రయించింది. పెళ్లి కాకుండానే తన కుమారుడు క్యాన్సర్‌తో మృతిచెందాడని, కుటుంబ వారసత్వాన్ని నిలుపుకునేందుకు అతడి వీర్యాన్ని తమకు అప్పగించేలా ఆదేశాలు జారీచేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. తమను సంప్రదించకుండానే తన కుమారుడు మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయమని సంతాన సాఫల్య కేంద్రం (ఐవీఎఫ్) లోని సమ్మతి పత్రాలపై సంతకం చేశారని ఆమె కోర్టుకు చెప్పారు. దీనిపై తాజాగా విచారణ జరిపిన జస్టిస్ మనీష్ పటేల్ ఏకసభ్య ధర్మాసనం తుది తీర్పు వెలువరించే వరకు వీర్యాన్ని కాపాడాలని సంతాన సాఫల్య కేంద్రానికి ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణను జూలై 30వ తేదీకి వాయిదా వేసింది. తమ ఏకైక కుమారుడు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడటంతో వంశాభివృద్ధి కోసం అతడి వీర్యాన్ని ఐవీఎఫ్ సెంటర్‌లో భద్రపర్చారు. అయితే తన మరణానంతరం తన వీర్యాన్ని నాశనం చేయవచ్చునని ఐవీఎఫ్ కేంద్రానికి ఇచ్చిన సమ్మతి పత్రంలో అతడు సంతకం చేశాడు. ఈ క్రమంలో కుమారుడి అతడి వీర్యాన్ని గుజరాత్‌లోని ఐవీఎఫ్ సెంటర్‌కు తరలించాలని తల్లి ముంబైలోని సంతాన సాఫల్య కేంద్రాన్ని కోరింది. దాంతో ఆమె కుమారుడు తన వీర్యాన్ని మరణాననంతరం నాశనం చేయవచ్చుని సమ్మతి పత్రంపై సంతకం చేసిన విషయాన్ని వారు తెలిపారు. దాంతో ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

## ఆ ప్రదేశాలను వెంటనే ఖాళీ చేయాలి..

### -మళ్లీ తిరిగి రావొద్దు..! ఐడీఎఫ్ వార్నింగ్..!



**వాషింగ్టన్-జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్**
ఇజ్రాయెల్ రక్షణ దళాలు సెంట్రల్ గాజాలోని పౌరులను వెంటనే ఖాళీ చేయాలని హెచ్చరించాయని ఐడీఎఫ్ అరబిక్ భాషా ప్రతినిధి అవిచాయ్ అడ్రేయ్ పేర్కొన్నారు. గాజా స్ట్రిప్‌లోని నుసేరాత్, అల్-జహ్రా, అల్-ముఘ్రాకా ప్రాంతాల వాసులక ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. దాంతో పాటు ఉత్తర తీర ప్రాంతాల (అల్ నుజా, అల్ బాడి, అల్ బుస్మా, అల్ జహ్రా, అల్ బుస్తానిమ్, బదర్, అబు హురైరా, అల్ రుడా, అల్స ఫా) ప్రాంతాలకు సైతం ఈ హెచ్చరికలు వర్తిస్తాయన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను అంతం చేయడానికి సైన్యం పూర్తిస్థాయి ఆపరేషన్ నిర్వహిస్తోందని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది. మిస్సైల్ ప్రయోగించే అవకాశం ఉందని.. ఉగ్రవాదులు ఉపయోగిస్తున్న అన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుంటామని ప్రకటనలో పేర్కొంది. పౌరులు వెంటనే ఆయా ప్రాంతాలను ఖాళీ చేయాలని ఐడీఎఫ్ ప్రకటనలో పేర్కొంది. భద్రత కోసం, వెంటనే అల్ మవాసి ప్రాంతం వైపు దక్షిణం దిశగా వెళ్లాలని.. తిరిగి ఆయా ప్రాంతాల వైపు మళ్లీ తిరిగి రావొద్దని హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం అక్టోబర్ 2023లో ప్రారంభమైన విషయం తెలిసిందే. హమాస్ ఇజ్రాయెల్‌లోని అనేక ప్రాంతాలపై దాడి చేసింది. ఈ దాడుల్లో 1200 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ ప్రతీకారంలో ఇప్పటివరకు 58 వేలకుపైగా పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో పెద్ద సంఖ్యలో జనాభా నిరాశ్రయులయ్యారు. వేలాది మంది ఆకలి బాధలను ఎదుర్కొంటున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**12.28 లక్షలతో 24 మంది లబ్ధిదారులకు మేలు**



**షాద్‌నగర్, జూన్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 24 మంది లబ్ధిదారులకు రూ.12.28 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. శాసనసభ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "నిరుపేదలకు వైద్య సేవల్లో ముఖ్యమంత్రి సహాయనిధి బలంగా నిలుస్తోంది. అర్హులందరికీ సంక్షేమం అందించేందుకే ప్రభుత్వం కృషి చేస్తోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో మెగా ఆయిల్ పామ్ నాట్లు ప్రారంభం




**మహేశ్వరం, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని సరస్వతిగూడా గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడం ద్వారా వంట నూనెల్లో దేశీయంగా స్వయం సమృద్ధిని సాధించవచ్చని, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఇది అద్భుతమైన ముందడుగని పేర్కొన్నారు. సాగులో పర్యావరణ పరిరక్షణకూ పెద్ద పీట వేసిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, శిక్షణ, ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాట్లకు తీసుకుంటున్న చర్యలు ఈ దిశగా రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పిస్తాయని చెప్పారు.

# సిపిఐ మండల కార్యదర్శిగా పి.దేవేంద్ర గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**మహేశ్వరం,జూన్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మహేశ్వరం -కందుకూరు 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఎస్‌విజె కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడింది.ఈ మహాసభలో మండల స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పి.దేవేంద్ర గౌడ్ మండల కార్యదర్శిగా,డి.బ్రహ్మచారి మండల సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.అంతేకాకుండా 21 మంది కౌన్సిల్ సభ్యులు,9 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు.మహాసభలో పలు కీలక తీర్మానాలు చేశారు. ముఖ్యంగా:పేదలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్ల పంపిణీ,కార్మికులకు కనీస వేతనాల అమలు,నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు,తుక్కుగూడలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు.ఈ తీర్మానాలను రాబోయే మూడేళ్ల కాలంలో అమలు చేయాలనే సంకల్పంతో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.మహాసభలో తీసుకున్న తీర్మానాలను అమలు చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్ పిలుపునిచ్చారు.జిల్లా నాయకత్వం అందించిన సహకారానికి మహాసభ తరఫున అభినందనలు తెలిపారు.



# ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం

**ఆమనగల్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరియు టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం నేడు ఉదయం 9:30 గంటలకు ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రబిక్య తండాలో జరగనుంది.




# పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ జూన్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో.. తెలుగుజాతి గర్వకారణమైన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్, అల్కాపురిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన దూరదృష్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలను స్మరించుకున్నారు. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమైన నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడేరు సిపిఎం శిక్షణ తరగతులు విజయవంతం

**కోడేరు, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలో శనివారం సిపిఎం పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. మదురై మహాసభల నివేదిక, పార్టీ నిర్మాణంపై జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, బి. ఆంజనేయులు క్లాసులు బోధించారు. కామ్రేడ్ కాకం వెంకటయ్య ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. కోడేరు, రాజాపూర్, తీగలపల్లి తదితర గ్రామాల నుండి పార్టీ సభ్యులు హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో పి. నరసింహ, పి. రవి, వెంకటమ్మ, బుచ్చన్న, మాలిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కమిటీలు

**-కల్వకోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కమిటీలు**

**మహేశ్వరం జూన్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో...
ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది
మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మహేశ్వరం మండలం తూప్రాకుర్దా, కల్వకోల్ గ్రామాలలో క్లస్టర్,కందుకూరు మండల్ కో-ఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్ మరియు క్లస్టర్ సభ్యులు యస్ రాంరెడ్డి,యండి ఖాజామోనొద్దీన్, ఎన్ కృష్ణా రెడ్డి, అనిల్ సందర్శించి, గ్రామ నాయకులతో కలిసి పార్టీ విధివిధానాలపై, గ్రామ కమిటీ ,బూత్ కమిటీ , ఇందిరమ్మ కమిటీ , మహిళా కాంగ్రెస్ కమిటీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణం పలు వివరాలు,అలాగే గతం లోని స్థానిక ఎన్నికల ఫలితాలు మరియు జరగబోయే స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ ప్రకారం పోటీచేయబోయే అభ్యర్థుల వివరాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు వీధి లైట్స్, సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల మీద గ్రామ నాయకులతో చర్చించడం జరిగింది.అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మైనార్టీ నాయకులు మహమ్మద్ గాయస్, మహమ్మద్ ఇలియాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోల్లూరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు యండి ఆదిల్,తిర్మల్ జంగయ్య,కమిటీ సభ్యులుఅశోక్,రమేష్,రవికుమార్,బొజ్జ కిష్టయ్య, గోపాల్ రెడ్డి,పోచయ్య,బావయ్య,యాదయ్య,పోలేపల్లి శ్రీనివాస్, పస్లాది హరికృష్ణ, ఇందిరమ్మకమిటీ సభ్యులు, గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ దామర్లపల్లి రాజు, సాయి కిరణ్, యండి మిస్కిన్ భాష, నేదునూరు పర్వేజ్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లో ఉన్న మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆమె, సమస్యలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు త్రాగునీటి లభ్యత లేకపోవడం వంటి సమస్యలను వ్యక్తపరచగా, వెంటనే స్పందించిన ఆమె మౌలిక సదుపాయాల లేని పరిస్థితి ఆవేదనకు గురిచేస్తోంది అన్నారు. పక్కనే ఉన్న అంగన్వాడీ పిల్లలతో కాసేపు సరదాగా వారితో ముచ్చటించారు. పిల్లల ప్రకారంగా ఇస్తున్నటువంటి ఫుడ్డు మరియు ఇతర వివరాలు అడిగి మరీ తెలుసుకున్నారు కావలసిన సదుపాయాల గురించి తక్షణమే ఏర్పాటు చేయాలని చెప్పి స్థానిక నాయకులకి అప్పజెప్పి త్వరితగతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బాధ్యత గలదిగా వ్యవహరించాలి. పాఠశాలలకు తక్షణమే తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, మల్లాపూర్ పాఠశాల హెడ్‌మాస్టర్, మాజీ కార్పొరేటర్ జనగే భారతమ్మ-కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సిల్వేరి సాంబశివ, శ్రీనివాస్ యాదవ్, కుక్కల పురుషోత్తం, కాల్వ గణేష్ ముదిరాజ్, బొర్రా మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. ఖలీల్ పాషా, సంధ నాగేష్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ప్రభుత్వ భూముల వెతుకులాటలో కాలం వృథా చేస్తున్న రేవంత్ సర్కార్:

**-ఆలయాలకైనా దారి ఇవ్వాలి.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్ జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ఎన్నో సంవత్సరాలుగా రైతులు వ్యవసాయం చేసుకుంటూ, కొందరు తమ భక్తిశ్రద్ధలతో ఆలయాలు నిర్మించుకున్నారు. అయితే తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఆలయాలకు వెళ్లే మార్గాలను కూడా అడ్డుకుంటుండటం తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు నేడు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మామిడిపల్లి ప్రాంతాన్ని పరిశీలించారు. ఆలయాలను సందర్శించి, స్థానికుల సమస్యలను స్వయంగా వినిపించారు. అనంతరం హౌసింగ్ బోర్డు అధికారులతో మాట్లాడిన ఆమె, “ఇది ఏళ్ల తరబడి సాగుచేసే భూములు, ఇక్కడ ప్రజలు స్వంతంగా ఆలయాలు నిర్మించుకున్నారు. కనీసం ఆ ఆలయాలకు వెళ్లేందుకు దారులు నిర్బంధించడం ఎంతవరకు న్యాయసంగతమో ప్రభుత్వమే తేల్చాలి” అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, తక్షణమే ఆలయాలకు రహదారి అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో స్థానిక మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి...

**-హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ కలెక్టర్ల సంఘం...**
**-సీఎం, రెవెన్యూ మంత్రి, ఇతర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన వి.లచ్చిరెడ్డి...**



**హైదరాబాద్, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రెవెన్యూ చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్స్ (అదనపు కలెక్టర్లు) గా నియామకాన్ని చేపట్టిందని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ తెలిపారు. 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ శనివారం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, ఇతర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టునే చివరిదిగా ఉండేదని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి, రామకృష్ణ తెలిపారు. ఇదే విషయమై డిప్యూటీ కలెక్టర్ల సంఘంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి దానిని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ (అదనపు కలెక్టర్) గా 33 పోస్టులను సాధించామన్నారు. రెవెన్యూ చరిత్రలోనే తొలిసారిగా 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. ఇది రెవెన్యూ చరిత్రలో నిలిచి పోయే అంశంగా డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ పేర్కొన్నారు.

# టిజిఎస్పిసిడిఎల్ సీఎండీ ముషరాఫ్ ఫరూకిని కలిసిన బీజేపీ కార్పొరేటర్లు

**సమస్యల పరిష్కారానికి వినతిపత్రం.**



**రంగారెడ్డి,జూన్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీజేపీ కార్పొరేటర్లు శ్రవణ్,ఆకుల శ్రీవాణి,మహేందర్ టి జి ఎస్ పి సి డి ఎల్ సిఎండి ముషరాఫ్ ఫరూకి ని కలిసి పలు ప్రజాసంబంధిత సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మాట్లాడుతూ – రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో అనేక మంది లబ్ధిదారులకు పథకాలు అందడంలేదని తెలిపారు.ముఖ్యంగా సిజిజి సాఫ్ట్‌వేర్ లోపాలు,శాఖల్లో టెక్నికల్ ఇష్యూస్ కారణంగా ఈ సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు.అలాగే,3 ఫేస్ కన్వర్షన్ పనులు, కొత్త విద్యుత్ దండల (కరెంటు పోల్స్) ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి మరియు టి జి ఎస్ పి సి డి ఎల్ మధ్య సమన్వయ లోపం కారణంగా చెట్ల కొమ్మలు కత్తిరించిన తర్వాత గ్రీన్ వేస్ట్ తొలగించకుండా పడేయబడుతున్నదనీ,ఈ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు.ఇంకా, ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత టి జి ఎస్ పి సి డి ఎల్ స్వీకరించాలని స్పష్టంగా తెలిపారు.కార్పొరేటర్ల వినతులను సానుకూలంగా స్వీకరించిన సిఎండి ముషరాఫ్ ఫరూకి,తక్షణమే ప్రత్యేక అధికారిని ద్వారా నివేదిక తెప్పించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఉద్యోగులకు త్వరలోనే నూతన ఆరోగ్య పథకం

**-ఉద్యోగ జేఏసీ నేతలతో మంత్రి దామోదర...**



**హైదరాబాద్, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలోని ఉద్యోగులకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ అతి త్వరలోనే నూతన ఆరోగ్య పథకాన్ని అమల్లోకి తేనున్నట్టుగా తెలిపారు. శనివారం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి సారధ్యంలో జేఏసీ నాయకులు రమేష్ పాక, ఎం.రాధ, బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, తదితరులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదరకు లచ్చిరెడ్డి పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగికి క్యాష్ లెస్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని కోరారు. గతంలోనే జేఏసీ పక్షాన ఇదే పథకానికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను తమరికి అందచేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సరైన ఆరోగ్య పథకం అమల్లో లేదన్నారు. దీంతో ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టుగా చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన డిప్యూటీ తహాశీల్దార్ రాజేష్ ఖన్నా ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయి ఆస్పత్రిలో చేరడంతో అతడి కుటుంబం పడిన ఇబ్బందులను మంత్రికి లచ్చిరెడ్డి వివరించారు. జేఏసీ నాయకులుగా తాము రాజేష్ ఖన్నాకు అందించిన చేయూత గురించి మంత్రికి చెప్పారు. రాష్ట్రంలోని ఏ ఉద్యోగికి కూడా రాజేష్ ఖన్నా లాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే తక్షణమే నూతన ఆరోగ్య పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టి అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో త్వరలోనే ఉద్యోగులకు సరికొత్త విధానంతో ఆరోగ్య పథకాన్ని అందుబాటులోకి తెస్తున్నట్టుగా ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఏ ఒక ఉద్యోగి బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండదన్నారు. గతంలో జేఏసీ ఏ పథకాన్ని అయితే కావాలని కోరిందో అదే త్వరలోనే అందుబాటులోకి రాబోతుందన్నారు.

# పీవీ జయంతి సందర్భంగా ఎంపీ మల్లు రవి ఘన నివాళి



**హైదరాబాద్, జూన్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పీవీ ఘాట్‌లో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ భవన్‌లో జరిగిన స్మృతిసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీవీ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలే దేశాన్ని ముందుకు నడిపించాయని ప్రశంసించారు. నవోదయ విద్యాలయాలు, గురుకుల పథకాల ద్వారా విద్యారంగానికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ ప్రసాద్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చటాన్‌పల్లి బ్రిడ్జి పై స్పందనకు ఎమ్మెల్యే శంకర్‌కు ధన్యవాదాలు



**షాద్‌నగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్‌నగర్ నియోజకవర్గంలోని చటాన్‌పల్లి రైల్వే గేట్ సమస్య పరిష్కారానికి స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. గత 30 ఏళ్లుగా వాహనదారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులపై శంకర్ వెంటనే స్పందించి రైల్వే బ్రిడ్జి ఏర్పాటుకు దోహదం చేసిన విషయాన్ని శ్రీకాంత్ ప్రశంసించారు. వాహనదారుల నిత్యబాధలను తొలిగించడంలో బ్రిడ్జి కీలకం అవుతుందన్నారు. ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే స్పందన అభినందనీయం అని పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటల వల్ల అధిక లాభాలు ...

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల జూన్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి “తుమ్మల నాగేశ్వర రావు” , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముందుగా ఎమ్మెల్యే మంత్రి శాలువా వేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా నేడు రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని, రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి, రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తిలో 47 మంది కంటి శస్త్రచికిత్సలతో డిశ్చార్జ్



**కరీంనగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జగిత్యాలలో లయన్స్ క్లబ్ రేకుర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐస్ క్యాంప్ ద్వారా ఎంపికైన 47 మంది బీదవారికి రేకుర్తి కంటి దవాఖానలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించి శనివారం డిశ్చార్జ్ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని లయన్ చిదుర సురేష్ (వైస్ చైర్మన్ –దవాఖానా, పూర్వ జిల్లా గవర్నర్) నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు.

# విద్యాభిమానుల కృషికి మంత్రి అభినందన



**ధర్మపురి, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతలు, విద్యాభిమానుల సహకారంతో నిర్వహించిన స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు బ్యాగులు అందజేసిన సందర్భంగా, మంచి భవిష్యత్తు కోసం విద్యకు దోహదపడే కార్యక్రమాలు మరిన్ని జరగాలన్నారు.

## పీవీ జయంతి తొలి వేడుకలకు కరీంనగర్ వేదిక



**కరీంనగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత రత్న స్వర్గీయ పీవీ నరసింహారావు జన్మదినాన్ని దేశంలో తొలిసారిగా 1991 జూన్ 28న కరీంనగర్ వైశ్య భవన్‌లో నిర్వహించినట్టు విశిష్ట విద్యాసేవకులు ఉప్పల రామేశం గుర్తు చేశారు. పీవీ ప్రధాని అయ్యాక ఏడవ రోజే ఈ కార్యక్రమాన్ని నేతలు జే.చొక్కారావు, జగపతిరావు లతో ఘనంగా నిర్వహించామన్నారు.

తదుపరి రోజుల్లో ఆయన ప్రారంభించిన పెద్దపల్లి -కరీంనగర్ రైలు ప్రాజెక్టు శంకుస్థాపనకు ప్రత్యేక ఆహ్వానం అందిందని తెలిపారు. 2015లో హైదరాబాదులో పీవీ భారీ చిత్రపటాన్ని ఏర్పాటు చేశామని, భారతరత్న ఇవ్వాలని పలుమార్లు ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఉల్లేఖించారు. "ఆర్థిక సంస్కరణలు, గురుకుల విద్యకు పునాది, గాంధీ చిత్రంతో కరెన్సీ నోట్ల ప్రకటన ం అన్నీ పీవీ దూరదృష్టికి నిదర్శనాలు," అని రామేశం తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్, స్వేచ్ఛ అకాల మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు సంతాపం...


-స్వేచ్ఛ నిబద్ధత కలిగిన జర్నలిస్ట్...



**హైదరాబాద్, జూన్ 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సీనియర్ మహిళా జర్నలిస్ట్, టీవీ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. స్వేచ్ఛ నిబద్ధత కలిగిన యాంకర్,కవయిత్రి,రచయిత్రి, తెలంగాణవాది అని, ఆమె అకాల మృతి తీవ్ర బాధాకరమని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. స్వేచ్ఛ కుటుంబ సభ్యులు, ఆమె కుమార్తెకు, తల్లికి, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సంతాపం తెలిపారు, వారికి భగవంతుడు మనో స్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## విద్యార్థుల ఫీజు మంజూరు చేయండి: ఎన్నం ప్రకాష్

**కరీంనగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు పరీక్షలు రాయలేక, కళాశాలల చుట్టూ తిరుగుతున్న వాస్తవాన్ని గుర్తు చేశారు. రూ.4,000 కోట్ల బకాయిలను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్..! ...

-దస్త్రంపై సీఎం సంతకం
-త్వరలోనే క్షేత్రస్థాయిలోకి జీపీఓలు
-జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి సారధ్యంలో సీసీఎల్ఏను కలిసిన సంఘాల నేతలు



**హైదరాబాద్ జూన్ 28 నీలగిరి ఎక్స్ ప్రెస్:**
సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల (అడిషనల్ కలెక్టర్) పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి కోరారు. అర్హత కలిగిన 33 మందికి సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు (అడిషనల్ కలెక్టర్) గా పదోన్నతులు కల్పించాలన్నారు. శనివారం లచ్చిరెడ్డి సారధ్యంలో సీసీఎల్ఏ లోకేష్‌కుమార్‌ను డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం కలిశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్‌కుమార్ దృష్టికి పలు విషయాలను తీసుకెళ్లారు. పదోన్నతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి

ప్రజాపాలనలో రాష్ట్రంలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల (అడిషనల్ కలెక్టర్) పోస్టులను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి సీసీఎల్ఏ లోకేష్‌కుమార్‌కు వివరించారు. ఈ పోస్టులకు అర్హత కలిగిన వారికి పదోన్నతులను కల్పించాలని కోరారు. దీనిపై లోకేష్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి గారి సంతకం కూడా అయిపోయిందని అతి త్వరలోనే పదోన్నతుల ప్రక్రియను చేపట్టి పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్టుగా హామీ ఇచ్చారు.

**జీపీఓలకు క్షేత్రస్థాయిలో విధులు కేటాయించండి**

గ్రామానికో రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పాలనా అధికారుల (జీపీఓ) నియామక ప్రక్రియను చేపట్టిందని లచ్చిరెడ్డి సీసీఎల్ఏ లోకేష్‌కుమార్‌కు వివరించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి నియామకాల కోసం అర్హత పరీక్షను సైతం నిర్వహించి తుది జాబితాను కూడా వెల్లడించడం కూడా జరిగిందన్నారు. వీరందరికి క్షేత్రస్థాయిలో విధులను కేటాయించి బాధ్యతలను అప్పగించాలని కోరారు. ఇప్పటికే రెవెన్యూ సదస్సులతో క్షేత్రస్థాయిలో ప్రతి మండలంలోనూ వేలాది దరఖాస్తులు వచ్చాయన్నారు. మరోవైపు ఉన్న రెవెన్యూ అధికారులు, సిబ్బందిపైనే పని భారం కూడా పెరిగిందన్నారు. జీపీఓలను విధుల్లోకి తీసుకోవడంతో చాలా వరకు ఒత్తిడి తగ్గుతుందన్నారు. దీనిపై లోకష్‌కుమార్ సానుకూలంగా స్పందించారు. రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో చర్చించి త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్ల సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

## పీవీ జయంతి సందర్భంగా మంత్రి పొన్నం ఘన నివాళులు



**హైదరాబాద్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు 104వ జయంతిని పురస్కరించుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ పీవీ జ్ఞానభూమిలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఉచిత ఐ స్క్రీనింగ్ క్యాంప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పీవీ గారు దేశానికి పునాది రాయి వంటివారు. విద్యా రంగంలో నవోదయ, గురుకులాల ప్రోత్సాహం, ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు ఆయన దూరదృష్టికి నిదర్శనం" అన్నారు. వంగరలో పీవీ స్మృతి వనం పూర్తిచేసేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని, వచ్చే జయంతికి మెమోరియల్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పీవీ జీవిత కథ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని, సాధారణ స్థాయిలో మొదలై దేశ ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం ప్రతి వ్యక్తికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## కోరుట్లలో మంత్రి అడ్లూరి ఘన స్వాగతం



**జగిత్యాల, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తొలిసారి కోరుట్ల నియోజకవర్గానికి వచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు నేతృత్వంలో భారీ స్వాగతం పలికారు.

**ముఖ్య కార్యక్రమాలలో భాగంగా**

- మొదట సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళి
- విద్యుత్ ప్రమాదంలో మరణించిన విగ్రహ తయారీ కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహార చెక్కుల పంపిణీ
- సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులతో భోజనం
- GSగార్డెన్స్‌లో కార్యకర్తల సన్మాన సభలో భాగస్వామ్యం

మంత్రి మాటల్లో "ఇది ఎప్పటికీ మర్చిపోలేని ఆత్మీయ స్వాగతం. కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచాం. ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నాం. కృషి చేసిన కార్యకర్తలందరికీ గౌరవం కల్పించడమే కాంగ్రెస్ ధ్యేయం," అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే చింతకుంట



**పెద్దపల్లి, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూలపల్లి మండల కేంద్రంలో రూ.1.24 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, అనంతరం 227 మందికి కొత్త రేషన్ కార్డులు, రూ.28 లక్షల విలువైన శాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేశారు. అదనంగా ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ొ% గత పాలకులు పేదలను నిర్లక్ష్యంతో నట్టేట ముంచితే, ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ పాలన న్యాయాన్ని చాటిందని అన్నారు. రేషన్ బియ్యం, ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, వడ్ల బోనస్ వంటి పథకాలు సాధారణుల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు పెద్దఎత్తున ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## 191 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి



**జగిత్యాల, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో 191 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మైనారిటీల, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. అనంతరం రూ.17 లక్షల విలువైన 17 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు స్థానిక పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు అత్యంత పేదలకే ప్రథమ ప్రాధాన్యతతో మంజూరవుతున్నాయన్నారు. నిర్మాణదశలు పూర్తిచేసిన తరువాత సంబంధిత అధికారుల వద్ద ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇసుక ఉచితంగా, ఇతర నిర్మాణ పదార్థాల ధరలు తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 13 మందిమావోయిస్టుల లొంగుబాటు

**బీజాపూర్ -28 జూన్-జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా లో 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 8 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.23 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని అధికారులు తెలిపారు.కగార్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టులకు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఎన్‌కౌంటర్‌లలో కీలక నేతలు మరణించారు. ఈ నేపథ్యంలో కొందరు మావోయిస్టులు అజ్ఞాతం వీడుతున్నారు. పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

# మంథని సమగ్రాభివృద్ధిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**మంథని, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంథని నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా పని చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. శివ కిరణ్ గార్డెన్స్‌లో మంథని, ముత్తారం, రామగిరి, మాల్యాల మండలాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ హర్షతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.


**మంత్రి కీలక సూచనలు:**
-ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి లోటు లేదని రైతులు ఆందోళన చెందవద్దన్నారు.
-గంగదేవిపల్లిలో కొత్త సబ్ స్టేషన్‌కు త్వరలో శంకుస్థాపన, మచ్చుపేటలో 132 కేవీ స్టేషన్ ఏర్పాటుకు ఆదేశం.
- మంథని ఆసుపత్రిలో రోగుల్ని ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం మానుకోవాలని, బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని సూచన.
- 1417 కొత్త రేషన్ కార్డులు జారీబీ సూపర్ మార్కెట్ పైలెట్ ప్రాజెక్టుకు ప్రణాళిక.



-ఎస్సారెస్పీ కాల్వల్లో సిల్ట్ తొలగింపు, త్రాగునీటి పాత స్కీంల పునరుద్ధరణకు దిశానిర్దేశం.
-పోడు భూముల రైతులకు న్యాయం చేసి, కొత్త అటవీ నరికివేతలు జరగకుండా చర్యలు.

**కలెక్టర్ హర్ష మాట్లాడుతూ:**
సింగరేణి భూముల పరిహారం కోసం ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తై గ్రామ సభల ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి భూ సేకరణలో 80% కేసులకు అవార్డులు పాస్ చేసినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా రూ.4 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఖర్జూర తోటల్లో ఏడేళ్ల గాథకు మానవతా స్పందన




**హైదరాబాద్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సౌదీ అరేబియాలో ఏడేళ్లుగా ఖర్జూర తోటల్లో శ్రమిస్తున్న హన్మకొండ జిల్లా కొప్పూర్‌కు చెందిన వలస కార్మికుడు తాళ్లపల్లి ఈశ్వర్ విషాదగాథకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మానవతా స్పందన చూపించారు. వీసా గడువు ముగియడం, పాస్‌పోర్టు యజమాని వద్ద ఉండటంతో ఈశ్వర్ స్వదేశానికి రాలేక పోతున్నాడు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఈశ్వర్ భార్య లత సీఎం, మంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం, జీఏడీ అధికారులను అలర్ట్ చేశారు. ఎన్నారై అడ్వయిజరీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, కార్యకర్త మొహమ్మద్ జబ్బార్ లు సహకరిస్తున్నారు.

# చెస్ పోటీ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూలై 12 -13 తేదీల్లో కరీంనగర్‌లో జీనియస్ చెస్ అకాడమీ నిర్వహించనున్న మూడవ ఆల్ఇండియా జూనియర్ చెస్ పోటీలకు సంబంధించి పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “చదరంగం పిల్లల మేధస్సును పదును పెట్టే గొప్ప క్రీడ. శాస్త్రీయంగా ఆలోచించే తీరు, గణిత నైపుణ్యాలూ పెంపొందుతాయి,” అని వ్యాఖ్యానించారు. పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ, పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు, సన్నాహకాలు పూర్తి చేస్తున్నామని చెప్పారు. అకాడమీ వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, జిల్లా క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, దారం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అంటే ప్రజాస్వామ్యం నాలుగో స్తంభం

### మహా న్యూస్‌పై దాడిని ఖండించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహా న్యూస్ చానెల్‌పై జరిగిన దాడిపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన వ్యక్తం చేశారు. మహా టీవీ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, చానెల్ ఎండి వంశీ కృష్ణతో మాట్లాడి దాడి వివరాలు ఆరా తీశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇప్పటికే కొందరిని అరెస్టు చేశామని, మిగిలిన వారిని కూడా త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

**మంత్రి వ్యాఖ్యలలో ముఖ్యాంశాలు:**
- “మహా టీవీపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి. మీడియా నాలుగవ స్తంభం. దీనిపై ప్రభుత్వం చట్టపరంగా కఠినంగా స్పందించాలి.”
-“వార్తలపై అసంతృప్తితో, మీడియాను లక్ష్యంగా చేసుకుని కుట్ర పూరితంగా దాడి చేశారని స్పష్టం అయింది.”
-“హైదరాబాద్ ఇమేజ్‌కు భంగం కలిగించే చర్యలు చేసే వారిని ఉపేక్షించము. ఐదుగురు ఇప్పటికే అరెస్టు కాగా, మిగతా దోషులను కూడా గుర్తిస్తున్నాం.”
-“కాంగ్రెస్ పార్టీ మీడియా స్వేచ్ఛకు అండగా నిలుస్తుంది. ఘటనపై ముఖ్యమంత్రితో స్వయంగా చర్చించాను.”
ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమురి వెంకట్, కార్పోరేషన్ చైర్మన్ ఫహీం కూడా మంత్రి వెంట మీడియా సంస్థను పరామర్శించారు.

# ఎంపీ వంశీకృష్ణ ఆందోళన

### -కునారం ఫ్లైఓవర్ ఘటనపై రైల్వే అధికారులతో సమీక్ష



**పెద్దపల్లి, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా కునారం వద్ద రైల్వే ఫ్లైఓవర్ కుంగిన విషయంపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదవశాత్తు పరిణామం కారణంగా రైళ్ల రాకపోకలు నిలిచిపోవడం వల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని అన్నారు. విషయం తెలిసిన వెంటనే దక్షిణ మధ్య రైల్వే అధికారులు, కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖతో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన ఎంపీ వంశీకృష్ణ%ొ% సమస్యపై సమగ్ర నివేదికను తక్షణమే సమర్పించాలని కోరారు. వంతెన నిర్మాణ పరిస్థితిపై పూర్తిస్థాయి సాంకేతిక పరీక్షలు నిర్వహించి, శాశ్వత పరిష్కార మార్గాలు రూపొందించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇది ప్రజల రవాణా భద్రతకు సంబంధించింది కాబట్టి ఏ విఫలతైనా ఉపేక్షించబోమన్నారు. ఈ ఘటన పర్యవేక్షణ లోపమా, నిర్వహణ లోపమా అన్న కోణంలోనూ విచారణ జరిపి కారణాలు వెలికితీయాలని కోరారు. ప్రజల ప్రయాణంలో అంతరాయం కలిగించే ఘటనలు తిరగకూడని విధంగా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై మక్కువ పెంచుకోవాలి

### – ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
“శాస్త్ర విజ్ఞాన రంగాల్లో ప్రతిభాపటిమ పెంపొందించుకోవాలంటే విద్యార్థులు పాఠశాల దశ నుంచే ఆసక్తి పెంచుకోవాలి,” అని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదల కోసం వేగంగా సీఎంఆర్ఎఫ్ సాయం



**మానకొండూర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించే ప్రక్రియను వేగవంతం చేశామని ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇప్పటివరకు 16 విడతల్లో ?3.45 కోట్లతో 1,324 మందికి సహాయం అందిందని, తాజాగా 151 మందికి ?43.49 లక్షల చెక్కులు పంపిణీ చేశామని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కరీంనగర్ డివిజన్ పునర్విభజనలో కుట్రలు

### బీజేపీ నేత సునీల్ రావు విమర్శనాస్త్రాలు



**కరీంనగర్, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మున్సిపల్ డివిజన్ల పునర్విభజన ప్రక్రియపై తీవ్రమైన ఆరోపణలు గుప్పించిన బీజేపీ నేత, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు చేతులు కలిపి పద్ధతి లేకుండా పునర్విభజన చేశాయని మండిపడ్డారు. శనివారం స్థానిక మీడియాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ఆరోపణల ముఖ్యాంశాలు:**
-ఎంఐఎం ప్రభావాన్ని పెంచేలా 16 డివిజన్లకు మార్పులు
- అధికారులపై రాజకీయ ఒత్తిళ్లుబీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోవడం
- డివిజన్ల పరిధులు విచ్చలవిడిగా మార్చిన ఘటనలు, ఎస్సీ ఓట్లకు అన్యాయం
- గతంలో కూడా ఎంఐఎం కు డిప్యూటీ మేయర్ పదవి అప్పగించిన చరిత్ర గుర్తు

**పరస్పర ఒప్పందాలపై కాఠిన్యంగా:**
“కాంగ్రెస్ -బీఆర్ఎస్ నేతలు ఎంఐఎం పార్టీ విజయం సాధించేలా పునర్విభజన చేశారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే కుట్రలకు పాల్పడుతున్నారు. ప్రజలు ఇప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన సమయం ఇది,” అని హెచ్చరించారు.

# ట్రంప్‌కు ఇరాన్ మాస్ వార్నింగ్



**ఇరాన్-జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇరాన్ అధ్యక్షునిపై ట్రంప్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆదేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ మాస్ వార్నింగ్ ఇచ్చారు.‘ట్రంప్ నిజంగా మాతో అణు ఒప్పందాన్ని కోరుకుంటుంటే ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని మర్యాదగా సంబోధించాలి. ఖమేనీ పట్ల అగౌరవకరమైన, ఆమోదయోగ్యం కాని స్వరాన్ని పక్కన పెట్టాలి’ అని వ్యాఖ్యానించారు. ఇక ఇదే సందర్భంగా ఇజ్రాయెల్‌పై కూడా అబ్బాస్ అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ దాడులతో అతలాకుతలమైన ఇజ్రాయెల్ ప్రభుత్వానికి అమెరికా వద్దకు పరిగెత్తడం తప్ప వేరే మార్గం లేదంటూ వ్యాఖ్యానించారు. బెదిరింపులు, దాడులకు భయపడమని ప్రపంచానికి చాటి చెప్పిన శక్తివంతమైన ఇరానియన్ ప్రజలు ఎవరి దగ్గరి నుంచి సానుభూతి, ప్రాణ భిక్ష కోరుకోరని పేర్కొన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రాణాలను తానే కాపాడానని, అయినా అతడు కృతజ్ఞత లేనివాడంటూ ట్రంప్ వ్యాఖ్యనించారు. అంతేకాకుండా ఆయనను చంపే ఉద్దేశ్యం ఇప్పుడు లేదని, కొన్ని రోజులకు వాయిదా వేశామని అధిక ప్రసంగాలు చేశారు. ఇజ్రాయిల్ కూడా శుక్రవారం అనుచిత వ్యాఖ్యలు చేసింది. యుద్ధం సమయంలో ఇరాన్ అధ్యక్షుని హతం చేయాలని ప్లాన్ వేశామని, కానీ ఖమేని ఆచూకీ తమకు లభించలేదని పేర్కొంది.

## బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో పి.వి.నరసింహారావుకి నివాళులు



**వనపర్తి,జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత మాజీ ప్రధాని,భారతరత్న పి.వి.నరసింహారావుజయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికిమాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో బి.ఆర్.ఎస్ నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూబహుభాషావేత్త, రాజకీయకోవిధుడు,ఆర్థిక సంస్కరణలకుఆద్యుడు ,తెలంగాణ నుండి తొలి ప్రధానిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించి భావితరాలకుఆదర్శప్రాయుడుగా పి.వినిలిచారని కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,చిట్యాల.రము,గౌడ్ నాయక్,సునీల్ వాల్మీకి,చంద్రశేఖర్,నందిమల్ల.సుబ్బు,లక్ష్మణ్,అమర్నాథ్,వినోద్,అలీం,మహవ ూద్,తోట.శ్రీను తదితరులు ఉన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో దోపిడీపై ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ నిరసన



**వనపర్తి,జూన్ 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్థుల దోపిడీని ఆపాలని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని రెండు ప్రైవేటు పాఠశాల వద్ద నిరసన తెలిపారు. ఢిల్లీ వరల్డ్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ ఎదుట బైఠాయించి దోపిడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ మాట్లాడుతూ..1వ తరగతికి రూ. 30 వేల నుంచి 50 వేలు వసూలు చేస్తున్నారన్నారు. చట్ట విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను, టై బెల్టు బూట్లు పేరుతో అధికంగా డబ్బులు దండుకుంటున్నారన్నారు. అనుమతి లేకుండా కొన్ని స్కూల్ బస్సులను నడుపుతున్నారని, పలు బస్సుల్లో కెపాసిటీకి మించి విద్యార్థులను కుక్కుకొని , బస్సులను అతివేగంగా నడుపుతున్నారని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్య హక్కు చట్టం ప్రకారం 25% విద్యను పేద పిల్లలకు ఉచితంగా అందించాలని కానీ ఏ స్కూల్లోనూ అమలు చేయడం లేదని, అమలు చేయాలని డిమాండ్ చేశారు. 'ఢిల్లీ వరల్డ్ స్కూల్'పేరులో వరల్డ్ అనే పదాన్ని తొలగించాలన్నారు. పాఠశాల పేర్లు 'వరల్డ్' 'నేషనల్'అనే పదాలు పెట్టటం విద్య హక్కు చట్టానికి విరుద్ధమన్నారు. వరల్డ్ పదం తొలగించాలన్నారు. జిల్లా కేంద్రంలో డిఇఓ ఉన్నతాధికారులు ఉన్న ప్రైవేటు పాఠశాలల దోపిడీపై చర్య తీసుకోవడం లేదన్నారు. తమ డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్తామని పాఠశాలల బాధ్యులు చెప్పారని నేతలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకుంటే విద్యార్థులను సమీకరించి కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు చందు,విష్ణు,అరవింద్, చరన్,విజయ్, లక్ష్మమ్మ, భరత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడూర్ కేజీబీవీ పాఠశాలలో కలెక్టర్ తనిఖీ



**నాగర్‌కర్నూల్, జూన్ 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల (కేజీబీవీ), మేడిపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ బోధనా ప్రమాణాలను, పాఠ్యపుస్తకాల వినియోగాన్ని ప్రశ్నించారు. వంటగది పరిశీలించిన కలెక్టర్, పప్పు దినుసులు, నూనెలాంటి సరుకుల నాణ్యతపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. బాలికలకు మోను ప్రకారం శుభ్రమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ సీఈసీ కోర్సు విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి బోధనా విధానం, పాఠ్యపుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనపు గదులు, సోలార్ హీటర్ మరమ్మతులు, ఫ్లోరింగ్ పనులు, క్రీడా ప్రాంగణం అభివృద్ధిపై ప్రత్యేక అధికారిణి విజయ వివరాలు వివరించారు. కలెక్టర్ వీటిపై సానుకూలంగా స్పందించి వసతుల కల్పనకు హామీ ఇచ్చారు. ఇంకా 10 మంది విద్యార్థినిలను నమోదు చేయించి 100 శాతం నమోదు పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించారు.

## పర్యావరణ పరిరక్షణకు తొలి అడుగు

### గ్రీన్ ఇండియా ప్రాజెక్ట్ లో భాగంగా ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు



**ఆమనగల్లు, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఆమనగల్లు వివేక విద్యా భారతి పాఠశాలలో "గ్రీన్ ఇండియా ప్రాజెక్ట్"పై అవగాహన సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ప్రాజెక్ట్ లక్ష్యాలు, అమలు విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సమితి ప్రతినిధులు సమాజంలో వచ్చే సానుకూల మార్పులపై చర్చించగా, విద్యార్థులలో పర్యావరణానికి అనుకూల అభిమతం పెంపొందించేందుకు అనుకూల మార్గదర్శకాలు వెల్లడించాయి. "భావితరాల ఆరోగ్యమైన భవిష్యత్తు కోసం పర్యావరణ పరిరక్షణను ప్రతి కుటుంబానికి విస్తరించాలి," అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు వెంకట్,నిఖిల్ అలాగే పాఠశాల తరపున ఉపాధ్యాయులు గోలి శ్రీనివాస్, మహమూద్ ల ఆధ్వర్యంలోని బృందం చురుగ్గా పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, సమితి సభ్యులు గ్రీన్ ఇండియా ప్రాజెక్ట్‌ను విద్యార్థుల్లో లోతుగా తీసుకెళ్లే దిశగా అంకితభావంతో ముందడుగు వేశారని తెలిపారు.

## సహనాన్ని పరీక్షించొద్దు

### – బీఆర్ఎస్ కు ఎమ్మెల్యే కవ్వంపల్లి హెచ్చరిక



**మానకొండూర్, జూన్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** "ఇప్పటి వరకు సంయమనం పాటించా ఇకపై సహనాన్ని పరీక్షించొద్దు. బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు పాల్పడ్డ వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు," అని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ హెచ్చరించారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథకాలను అడ్డుకోవాలన్న కుట్రలు, అసత్య ఆరోపణల వెనక మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హస్తం ఉందని విమర్శించారు.

**మంత్రి కీలక వ్యాఖ్యలు:**

-రసమయి పాలనలో ఒకే ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు కాలేదని ఆరోపణ

-దళిత బంధులో లంచాల మోతకెక్కిందని, అర్హుల స్థానంలో కార్యకర్తలే లబ్ధిదారులుగా మిగిలిన దురవస్థ గుర్తింపు

-కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలనకు ప్రాతినిధ్యం వహిస్తోందని, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరైనదే నిదర్శనం

-ఉచిత బస్సు, విద్యుత్, రేషన్, రుణమాఫీలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు వంటి పథకాలను వేగంగా అమలు చేస్తున్నామని వివరించారు

"పేదల సంక్షేమం మీద బురదజల్లే యత్నాలు జీర్ణించుకోలేం. ఇకపై అసత్య ప్రచారాలు చేస్తే, ఎవరైనా అయినా ఉపేక్షించం," అని ఆయన స్పష్టంగా హెచ్చరించారు.

ఇప్పటి వరకు మానకొండూర్ నియోజకవర్గంలో 5557 మందికి ?14.98 కోట్ల సీఎంఆర్ఎఫ్ సహాయం అందినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ జి చిన్నారెడ్డి జన్మదిన వేడుకలు.



**వనపర్తి,జూన్ 28 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి జన్మదిన వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక రాజీవ్ చౌక్ నందు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య ఆధ్వర్యంలో చిన్నారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీకి, వనపర్తి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ సాగర్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ప్రస్తుత వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి కిరణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి నిరంజన్ బాబా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా కార్యదర్శి రాగి వేణు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్, పార్టీ నాయకులు అనీస్ , పెంద్యం మన్యం యాదవ్, అంజిరెడ్డి, కొల్ల వెంకటేష్, భాస్కర్, బేక్కరి వెంకటేష్, లీలావతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్:: డాక్టర్ జి చిన్నారెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కోస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులు.

## సాగు న్యాయ యాత్ర రైతులకు మేలుకలిపే మిషన్

### – రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి







**భువనగిరి, జూన్ 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వ్యవసాయ, రెవెన్యూ చట్టాలపై రైతుల్లో అవగాహన పెంచే లక్ష్యంతో సాగు న్యాయ యాత్ర బుధవారం భూదాన్ పోచంపల్లి నుంచి ప్రారంభమైంది. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కెవిఎన్ రెడ్డి, భూమి సునీల్ లు యాత్రకు శ్రీకారం చుట్టారు. లీవ్స్ సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వరకు జరిగే ఈ యాత్రలో 33 జిల్లాల్లో 800కు పైగా గ్రామాలు, 2400 కిలోమీటర్ల మేర ప్రయాణించనున్నారు.యాత్ర ప్రారంభానికి ముందు వినోబా భావే, వెదిరె రాంచంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలతో నివాళు లర్పించారు. అనంతరం సాగు న్యాయ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించి, వినోబా మందిరంలో జరిగిన సమావేశంలో మాట్లాడిన కోదండరెడ్డి ు "రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. భూమి సునీల్ వంటి యువ నాయకులు భూ సమస్యలపై విస్తృత ప్రచారం చేపడుతూ మంచి మార్గాన్ని సూచిస్తున్నారు," అన్నారు. అక్టోబర్ 2 వరకు లక్ష మందికిపైగా రైతులను నేరుగా కలవాలన్నదే లక్ష్యమని భూమి సునీల్ తెలిపారు. చట్టాలు రైతులకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నదే యాత్ర ఉద్దేశమన్నారు. రైతు కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు భూ భారతి ద్వారా ఊరటనిచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా చౌటుప్పల్, మునుగోడు, నారాయణపూర్ మండలాల్లో రైతులతో ఇంటరాక్షన్ సమావేశాలు నిర్వహించి చట్టాలతో సంబంధం ఉన్న విషయాలను వివరించారు. రాచకొండ గుట్ట భూ సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు చైర్మన్ సూచించారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డితో కమిషన్ సభ్యులు భేటీ అయ్యి యాత్ర లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ మెంబర్ సెక్రటరీ గోవింద్, వ్యవసాయ అధికారి వెంకట ప్రసాద్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు గున్న రాజేందర్ రెడ్డి, లీవ్స్ ప్రతినిధులు అభిలాష్ రెడ్డి, జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# హిలేరియస్‌గా అర్జున్ దాస్ బాంబు' టీజర్ విడుదల

తమిళ నటుడు అర్జున్ దాస్ ఒకవైపు సహాయక పాత్రలలో నటిస్తునే మరోవైపు హీరోగా నిలదొక్కుకుంటున్నాడు. ఈ క్రమంలోనే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం బాంబు. ఈ సినిమాకు విశాల్ వెంకట్ దర్శకత్వం వహిస్తుండగా.. రాజశేఖర్ కూతురు శివాత్మిక రాజశేఖర్ కథానాయికగా నటిస్తుంది. కాళి వెంకట్, నాజర్, అభిరామి, సింగంపులి, బాలశరవణన్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్ బ్రో పిక్చర్స్ బ్యానర్‌పై సుధ సుకుమార్, సుకుమార్ బాలకృష్ణన్ నిర్మిస్తున్నారు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. కాళి వెంకట్ చనిపోయాడు అనుకుని అందరూ ఏడుస్తుంటే.. అతడు సడన్‌గా అపానవాయువు వదులుతుంటాడు. దీంతో అతడు చనిపోయాడా లేదా అనే తికమకలో పడతారు అతడి కుటుంబసభ్యులు. అయితే అసలు చనిపోయాడా లేదా.. ఒకవేళ చనిపోతే అలా ఎందుకు చేస్తున్నాడు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. హిలేరియస్‌గా సాగిన ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.




# 'కార్తి 29'లో నాని!

తమిళ కథానాయకుడు కార్తి తన 29వ చిత్రం కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సర్దార్ 2 సినిమాను కంప్లీట్ చేసిన కార్తి మరోవైపు వా వాతియర్ సినిమాకు కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. అయితే ఇవే కాకుండా ఇప్పుడు మరో ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టాడు.తన కెరీర్‌లో 29వ సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు తమిళ్ దర్శకత్వం వహిస్తుండగా.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. సముద్ర నేపథ్యంగా సాగే పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రంలో కార్తి మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఈ చిత్రంలో తెలుగు నటుడు నాని అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవల నాని నటించిన హిట్ 3 సినిమాలో కార్తి అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే. హిట్ 4లో కార్తినే కథానాయకుడిగా నటించబోతున్నాడు. ఈ నేపథ్యంలోనే వీరిద్దరి మధ్య ఉన్న స్నేహబంధాన్ని దృష్టిలో పెట్టుకొని కార్తి 29లో నానిని భాగం చేయాలని చిత్రబృందం భావిస్తుందని సమాచారం.



# సమంతకు షాకిచ్చిన బాలీవుడ్..

## ఉన్న ఒక్క ఛాన్స్ పోయినట్టే !!

రెండేళ్ళ కింద విజయ్ దేవరకొండతో ఖుషీ సినిమాలో నటించాక.. టాలీవుడ్ వైపు చూడట్లేదు సమంత. పూర్తిగా ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టారు.. పైగా సినిమాల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తున్నారు.ఈ క్రమంలోనే ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ లాంటి సిరీస్‌లతో ముంబైకి మకాం మార్చేసారు స్యామ్. తాజాగా రక్త్ బ్రహ్మాండ్ అనే సిరీస్ చేస్తున్నారు.సిటాడెల్ సెట్స్‌పై ఉన్నపుడే.. రక్త్ బ్రహ్మాండ్ సిరీస్ అనౌన్స్ చేసారు మేకర్స్.ఈ సిరీస్ కూడా రాజ్ డికేనే క్రియేట్ చేస్తున్నారు. ఏడాది కిందే మొదలుపెట్టిన ఈ సిరీస్ షూటింగ్ ఇప్పటికే చాలా వరకు పూర్తైంది. ఇన్‌డోర్ టాకీ అంతా పూర్తైందని.. ఔట్ డోర్ యాక్షన్ సీక్వెన్సుల కోసం రెడీ అవుతున్నట్లు తెలిపారు మేకర్స్.కానీ అంతలోనే ఈ సిరీస్ ఆగిపోయిందనే ప్రచారం మొదలైంది. ఎగ్జిగ్యూటివ్ ప్రొడ్యూసర్ కారణంగా కోట్ల రూపాయల స్కామ్ జరగడంతో రక్త్ బ్రహ్మాండ్‌ను ఆపేయాలని నెట్ ఫ్లిక్స్ నిర్ణయించుకుందని వార్తలు వినిపిస్తున్నాయి.కానీ అది నిజం కాదని.. నెక్ట్స్ షెడ్యూల్‌లో సమంతతో పాటు ఆదిత్య రాయ్ కపూర్ జాయిన్ అవుతారని చెప్పారు రాజ్ డీకే. మరోవైపు శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత.. మా ఇంటి బంగారంతో త్వరలోనే ప్రేక్షకులను పలకరించబోతున్నారు.



# నితిన్ తమ్ముడి సినిమాకు 'ఏ' సర్టిఫికెట్

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది.ఈ చిత్రాన్ని 2025 జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

# శోభితతో వైవాహిక జీవితంపై తొలిసారి స్పందించిన నాగ చైతన్య



సమంతని ప్రేమించి పెళ్లి చేసుకున్న నాగ చైతన్య కొద్ది రోజులకి ఆమెకి విడాకులు ఇచ్చి తెలుగు అమ్మాయి శోభిత ధూళిపాళ్లని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్న ఈ జంట ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారు. వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా, తమ వైవాహిక బంధాన్ని బలంగా ఉంచుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన నియమాలను పాటిస్తున్నామని పేర్కొన్నారు నాగ చైతన్య. ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, తన పర్సనల్ లైఫ్, వృత్తిపరమైన ఆసక్తుల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు నాగ చైతన్య.వివాహం తర్వాత జీవితం ఎంతో ఆనందంగా సాగుతోంది. వృత్తిపరంగా మేమిద్దరం కూడా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ, మా బంధాన్ని కాపాడుకోవడానికి కొన్ని నియమాలను పాటిస్తున్నాం అని చెప్పుకొచ్చారు చైతన్య. హైదరాబాదులో ఉన్నప్పుడు ఉదయం మరియు రాత్రి భోజనాన్ని కలిసి చేయాలని నిర్ణయించుకున్నామంటూ చైతన్య వివరించారు. అలా చేయడం వలన మేమిద్దరం కలిసి ఎక్కువ సమయం గడిపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వారాంతాలలో మాత్రం తనకు ఇష్టమైనట్లుగా సమయం గడపడం, ఇంట్లో మూవీ నైట్ ప్లాన్ చేయడం, బయట షికార్లకు వెళ్లడం, లేదా ఇష్టమైన వంటకాలు ఆర్డర్ చేయడం , కలిసి వండడం వంటివి చేస్తానని చెప్పారు.